# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్దన్ రెడ్డి

తెలంగాణ | మంగళవారం, 20 - ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 25 | పేజీలు 08 | వెల : 6/-


## రాబోయే ఒలింపిక్సే లక్ష్యం

**స్పోర్ట్స్ యూనివర్సిటీ పరిధిలోకే అన్ని క్రీడా విభాగాలు, శిక్షణా సంస్థలు**

**క్రీడలకు కేంద్ర బిందువుగా, యంగ్ ఇండియా బ్రాండ్‌గా తెలంగాణ**

**ఉన్నతాధికారులతో సీఎం రేవంత్**

**ఒలింపిక్స్‌ను నిర్వహించే స్థాయికి హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని వ్యాఖ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రంలోని అన్ని రకాల క్రీడలను, వాటి శిక్షణా సంస్థలను ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ పరిధిలోకే (ఒకే గొడుగు కిందికి) తెస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. తద్వారా ప్రతీ క్రీడకూ ప్రాధాన్యతనిస్తామని ఆయన తెలిపారు. దేశ క్రీడా రంగానికి తెలంగాణ కేంద్ర బిందువుగా మారాలని ఆకాంక్షించారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎం, ఉన్నతాధికారులతో భేటి అయ్యారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై వారితో చర్చించారు. ఫోర్త్ సిటీలో భాగంగా నిర్మించబోయే క్రీడా విశ్వవిద్యాలయం ఏ విధంగా ఉండాలనే దానిపై సమాలోచనలు చేశారు. మనదేశంతో పాటు తెలంగాణలోని భౌగోళిక పరిస్థితులు, మన శరీర నిర్మాణ తీరుకు అనువైన క్రీడలను, వాటిపై ఉత్సాహం ఉన్న వారిని గుర్తించి ప్రోత్సహించాలని ఈ సందర్భంగా రేవంత్ సూచించారు. దశాబ్దాల క్రితమే ఆఫ్రో-ఏషియన్‌కు ఆతిథ్యమిచ్చిన హైదరాబాద్‌ను భవిష్యత్తులో ఒలింపిక్స్‌కు వేదికగా మార్చాలని అన్నారు. హైదరాబాద్‌లో ఒలింపిక్స్‌ను నిర్వహించడమే కాకుండా ప్రతీ క్రీడలో మన క్రీడాకారులకు పతకాలు దక్కేలా వారిని తీర్చిదిద్దాలని సూచించారు. అందులో మన స్పోర్ట్స్ యూనివర్సిటీ క్రీడాకారులు కచ్చితంగా ఉండాల్సిదేనని సీఎం స్పష్టం చేశారు. ఇందుకోసం వారికి నిపుణులతో శిక్షణనిప్పిస్తామని తెలిపారు. తద్వారా ఒలింపిక్స్‌లోని రెజ్లింగ్, బాక్సింగ్, ఆర్చరీ, జావెలిన్ త్రో, హాకీ తదితర క్రీడల్లో రాణించే విధంగా వారిని తయారు చేస్తామని చెప్పారు. అందుకనుగుణంగా స్పోర్ట్స్ యూనివర్సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు కల్పించాలని దిశా నిర్దేశం చేశారు. విద్యార్థుల్లోని క్రీడా నైపుణ్యా లు, వారికి ఏయే ఆటలపై మక్కువుందనే విషయాలను గుర్తించాలంటూ ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సూచించారు. అలాంటి

## రూ.31 వేల కోట్లు మాఫీ చేస్తాం..

- స్పష్టంగా ఉన్న ఖాతాలకు మాఫీ పూర్తయింది
- పరిశీలన అనంతరం ఇతర అకౌంట్లకూ అమలు
- 2 లక్షల పైన ఉంటే.. పైమొత్తం చెల్లిస్తే వెంటనే మాఫీ
- దురుద్దేశంతో విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలు
- రైతుల కోసం బీజేపీ ఏమీ చేయలేదు: మంత్రి ఉత్తమ్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇప్పటివరకు అన్ని వివరాలు సరిగా ఉన్న 22,37,848 ఖాతాలకు రూ.2 లక్షల దాకా రుణమాఫీ చేశామని తెలిపారు. ఇంకా.. ఆధార్ వివరాలు సరిగా లేని 1.65 లక్షల ఖాతాలు, తప్పులు ఉన్న 1.50 లక్షల ఖాతాలు, రేషన్‌కార్డు లేని 4.83 లక్షల ఖాతాలు, రూ.2 లక్షల పైన రుణాలు కలిగిన 8 లక్షల ఖాతాలకే రుణ మాఫీ ఆగిందని పేర్కొన్నారు. ఈ ఖాతాలకు వెరిఫికేషన్ అనంతరం రుణమాఫీ చేస్తామని చెప్పారు. మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి రుణమాఫీపై ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. రూ.2 లక్షల పైన రుణం తీసుకున్నవారు.. ఆ పైన ఉన్న మొత్తాన్ని చెల్లించిన వెంటనేమాఫీ అమలవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. స్వతంత్ర భారత చరిత్రలో మరే ఇతర రాష్ట్రం ఇవ్వని విధంగా రుణమాఫీ చేశామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మొదటి పంటకాలంలోనే 22,37,848 మందికి రూ.17,933.19 కోట్లు మాఫీ చేశామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా.. 2018లో రుణమాఫీలో 2.26 లక్షల ఖాతాలకు చెందిన రూ.1419 కోట్ల సొమ్ము రిటర్న్ కాగా.. చర్యలేమీ తీసుకోలేదని గుర్తు చేశారు. ఓఆర్ఆర్‌ను అమ్మేసి 2018లో రుణమాఫీ డబ్బులు వేశారని ఆరోపించారు. కాగా, 2024 రుణమాఫీలో 22 వేల ఖాతాలు రిటర్న్ కాగా.. 8 వేల ఖాతాలకు తిరిగి క్లియర్ చేశామని, పటిష్టమైన ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇక ఈ పంటకాలం నుంచే సన్న వడ్లకుకు రూ.500 బోనస్ అమలు చేస్తామని ఉత్తమ్ ప్రకటించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు దురుద్దేశ పూరితంగా విమర్శలు చేస్తున్నాయని అన్నారు. రైతుల మేలు కోసం బీజేపీ ఒక్క నిర్ణయం కూడా తీసుకున్న దాఖలాల్లేవని, రుణమాఫీపై ఒక్కసారి కూడా మాట్లాడలేదని ఉత్తమ్ ధ్వజమెత్తారు. 2 లక్షల దాకా రుణమాఫీ విషయంలో ఆధార్‌కార్డు, పాస్‌పుస్తకం, రేషన్‌కార్డు లేకున్నా మాఫీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

### అప్పుడలా.. ఇప్పుడిలా..

బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో రెండుసార్లు రుణమాఫీ ప్రకటించిందని, 2014లో నిర్ణయం తీసుకొని నాలుగేళ్లపాటు నాలుగు వాయిదాల్లో రుణమాఫీ నిధులు విడుదల చేశారని ఉత్తమ్ విమర్శించారు. 2014-15లో రూ.4040 కోట్లు, 2015-16లో రూ.4040 కోట్లు, 2016-17లో రూ.4025 కోట్లు, 2017-18లో రూ.4038 కోట్లు

మిగతా 9లో..

## కాంగ్రెస్ అభ్యర్థిగా సింఘ్వి నామినేషన్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తెలంగాణ నుంచి రాజ్యసభ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరపున అభిషేక్ మను సింఘ్వి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. తొమ్మిది రాష్ట్రాలలో 12 రాజ్యసభ స్థానాలకు సెప్టెంబర్ 3న ఉపఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రంలో కే కేశవరావు రాజీనామాతో ఖాళీ అయిన స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీని అధిష్ఠానం ప్రకటించింది. పార్టీ ముఖ్యనేతలతో కలిసి అసెంబ్లీకి చేరుకున్న సింఘ్వీ రిటర్నింగ్ అధికారికి నాలుగు సెట్ల నామినేషన్‌ను సమర్పించారు. ఆయనవెంట సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూ టీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పలువురు ఎమ్మెల్యేలు తదితరులు ఉన్నారు.

## 23న ఉక్రెయిన్‌కు ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 23న ఉక్రెయిన్‌లో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీ కోరిక మేరకు ఈ పర్యటన ఖరారైందని విదేశాంగ శాఖ సోమవారం తెలిపింది. ఈ నెల 21న మోదీ పోలెండ్‌ను సందర్శించి ఆ దేశ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో సమావేశమవుతారని చెప్పింది. 30 ఏండ్లుగా ఉక్రెయిన్-భారత్ మధ్య దౌత్య సంబంధాలు కొనసాగుతున్నాయని.. ఆ దేశంలో పర్యటించనున్న తొలి భారత ప్రధాని మోదీనేనని విదేశాంగ శాఖ వెల్లడించింది.

## రాజీవ్ విగ్రహం తీసేస్తం

- సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తం
- ఎయిర్‌పోర్టు పేరు మారుస్తం.. తెలంగాణ ప్రముఖుడి పేరు పెడతం
- అధికారంలోకి వచ్చేది మేమే.. రాగానే ఆ పని చేస్తం: కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తెలంగాణ సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు కేటాయించిన స్థలంలో ఏర్పాటు చేస్తున్న రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని అక్కడి నుంచి తరలించి తీరుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సోమవారం నందినగర్‌లోని తన నివాసంలో మీడియా అడిగిన ఒక ప్రశ్నకు కేటీఆర్ సమాధానమిస్తూ.. నాలుగేండ్లలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, ఆ స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టంచేశారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సకల మర్యాదలతో తరలించి, కాంగ్రెస్ కోరుకున్న చోట ఏర్పాటు చేస్తామని తేల్చిచెప్పారు. తెలంగాణ పౌరుషం, తెలంగాణ వైభవాన్ని చాటేలా అద్భుతమైన డిజైన్‌తో సచివాలయాన్ని కేసీఆర్ సర్కారు నిర్మించిందని తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించేలా సచివాలయం ఎదురుగా ఒక ఐలాండ్‌ను క్రియేట్ చేశామని, దశాబ్ది ఉత్సవాల్లోనే అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని నిర్ణయం తీసుకున్నామని వివరించారు. సచివాలయానికి అంబేద్కర్ పేరును పెట్టామని, ఆ మహనీయుడికి ఘనమైన నివాళి అర్పించేలా అతిపెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేశామని వెల్లడించారు. తెలంగాణ అమరుల త్యాగాలను గుర్తుచేసేలా అమరజ్యోతి స్మారకాన్ని నిర్మించామన్నారు.

### తెలంగాణ అస్థిత్వానికి కాంగ్రెస్ అవమానం

కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణ తల్లి విగ్రహ స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెడుతున్నదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకప్పుడు మాజీ సీఎం అంజయ్య పేరుతో ఉన్న పార్కు కాస్తా లుంబిని పార్కు అయ్యిందని, అదే అం జయ్య పార్కు ఎదురుగా ఆయనను అవమానించిన రాజీవ్‌గాంధీ విగ్రహం పెడుతున్నారని అభ్యంతరం వ్యక్తంచేశారు.

### పదేండ్లలో పేర్ల మార్పుపై ఆలోచంచలేదు

బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఏనాడూ పేర్ల మార్పుపై ఆలోచించలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. అందుకే ప్రభుత్వ పథకాలు, ప్రాంతాలకు కాంగ్రెస్ నాయకుల పేర్లు ఉన్నా వాటిని మార్చే ప్రయత్నం చేయలేదని వివరించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ, రాజీవ్‌గాంధీ ట్రిపుల్‌ఐటీ, రాజీవ్ గాంధీ ఉప్పల్ స్టేడియం, హైదరాబాద్-కరీంనగర్ రహదారికి రాజీవ్ రహదారి, అంతర్జాతీయ విమానాశ్రయానికి రాజీవ్‌గాం ధీ అంతర్జాతీయ విమానాశ్రయం..

## ట్రిపుల్ తలాక్ నేరమే

**చట్టం తీసుకురావడం సరైనదే : సుప్రీంలో సమర్థించుకున్న కేంద్రం**



**న్యూఢిల్లీ:** మూడుసార్లు తలాక్ చెప్పడాన్ని నేరంగా పరిగణిస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురావడాన్ని సుప్రీం కోర్టులో ప్రభుత్వం సమర్థించుకుంది. ముస్లిం భర్తలు తమ భార్యలను అన్యాయంగా వదిలివేయడాన్ని ఈ పద్ధతి చట్టబద్ధం చేస్తోంది. వ్యవస్థాగతం చేస్తోంది, ఇదేమీ ఇస్లామిక్ కాదు, చట్టబద్ధమైనది కాదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు 433 పేజీల కౌంటర్ అఫిడవిట్‌ను కేంద్రం కోర్టులో దాఖలు చేసింది. ట్రిపుల్ తలాక్ ఏకపక్షంగా వుంటుందని షాయారా బానో కేసులో 2017లో సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా గుర్తు చేసింది. మూడుసార్లు తలాక్ అని చెప్పి ఒక మహిళకు విడాకులు ఇవ్వడమనేది ప్రయివేటుగా జరుగుతున్న తప్పు కాదు, బహిరంగంగా జరుగుతోంది. దీనివల్ల మహిళలు హక్కులు దెబ్బతింటున్నాయి. వివాహ వ్యవస్థ దారుణంగా దెబ్బతింటోందని ప్రభుత్వం పేర్కొంది. దేశ రాజకీయ, ఆర్థిక, సామాజిక వ్యవస్థలో మార్పు వచ్చినప్పుడల్లా ఈ నేర భావన కూడా మారుతోందని కేంద్రం పేర్కొంది. ఎలాంటి చట్టబద్ధ లేదా మత బద్ధత లేని ఈ పద్ధతి వివాహితులైన ముస్లిం మహిళల పట్ల వివక్ష చూపుతోందని, ఇది నేరమని 2019లో తీసుకువచ్చిన చట్టం పేర్కొంటోంది. వివాహ వ్యవస్థ పవిత్రతను కాపాడేందుకు కావాలంటే ప్రభుత్వం క్రిమినల్ చట్టాన్ని ఆశ్రయించవచ్చని కోర్టు పేర్కొంది. వివాహాలు పర్సనల్ లా కిందకు వస్తాయనడంలో ఎలాంటి ప్రాతిపదిక లేదు. సాధారణ క్రిమినల్ చట్టం వర్తింపు నుండి కూడా వాటిని మినహాయించారు. వివాహమనేది సామాజిక వ్యవస్థ. దీన్ని పరిరక్షించడంలో ప్రభుత్వానికి ప్రత్యేక ప్రయోజనం వుంటుందని కేంద్రం పేర్కొంది. క్రిమినల్ చట్టానికి సంబంధించిన ఇతర సాధనాలు అంటే ఉదాహరణకు గృహ హింస చట్టం, వరకట్న నిషేధ చట్టం వంటి వాటిని ఉపయోగించి వివాహాల సుస్థిరతను ప్రభుత్వం కాపాడవచ్చని కేంద్రం వాదించింది. ట్రిపుల్ తలాక్ విధానం చెల్లుబాటు కాదని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేయనందున దానిని నేరంగా పరిగణించాల్సిన అవసరం లేదన్న పిటిషన్‌పై కేంద్రం కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేసింది.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, డీఆర్డీఓ సాయాగౌడ్, అదనపు ఎస్పీ బస్వారెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉన్నతాధికారులకు రాఖీలు కట్టిన మహిళా ఉద్యోగులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రక్షాబంధన్ వేడుకను పురస్కరించుకుని కలెక్టరేట్ లోని వివిధ శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగులు సోమవారం ఉన్నతాధికారులకు రాఖీలు కట్టారు. బ్రహ్మకుమారీలు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సైతం కలెక్టరేట్ కు వచ్చి అధికారులకు రాఖీలు కట్టారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితర అధికారులకు రాఖీ ధారణ గావించి, రక్షా బంధన్ ప్రాశస్త్యాన్ని చాటారు.

## స్వయంభూ శివాలయంకు మైక్ సెట్ వితరణ..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ శివారులో వెలిసిన స్వయంభూ శివలయనికి మోక్ష ధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు10వేల విలువ గల అంప్లిఫైర్, మైక్ సెట్ ను అందజేశారు. ఈమేరకు సోమవారం ఆలయం వద్ద నిర్వాహకులకు మోక్ష ధర్మ ట్రస్ట్ అధ్యక్షులు కమ్మరి నరేష్ అంప్లిఫైర్, మైక్ సెట్ ను అందజేశారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో ఘనంగా రక్షాబంధన్..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

సోదర సోదరీమణుల మధ్య ప్రేమ,అనురాగం, ఆప్యాయతకు సంబంధించిన పండగగా రక్షాబంధన్ జరుపుకుంటారు. పురాణాల ప్రకారం ఈపండుగ కృతయుగం నుంచి ఆచరిస్తున్నారు. ప్రతీయేటా రక్షా బంధన్ పండుగను శ్రావణ మాసంలోని శుక్లపక్ష పౌర్ణమి రోజున జరుపుకుంటారు. ఎడపల్లి మండలంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరీమణులు తన సోదరుల చేతి మణికట్టుకు రాఖీలను కట్టారు. సోదరులు కూడా సోదరీమణులకు నిత్యం రక్షణగా ఉంటానని హామీ ఇస్తూ, బహుమతి కూడా అందజేశారు.రాఖీ పండుగ ముఖ్య ఉద్దేశం అన్న చెల్లెల మధ్య ఆత్మీయ అను రాగాలు కలగలిపి అక్కాచెల్లెళ్లకు అన్నా తమ్ముళ్లు రక్షగా నిలబడతారని,అలాగే కట్టిన రాఖీ అన్నా తమ్ముళ్లను రక్షిస్తుందని అనాదిగా వస్తున్న నమ్మకమన్నారు.

# పెరుగుతున్న ప్రయాణికులు తగ్గుతున్న ఆర్టీసీ ఆదాయం

**మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీలో పెరిగిన**

**ప్రయాణికుల రద్దీ**

**సిబ్బందిపై పెరుగుతున్న ఒత్తిడి**

**బస్సులకు తరచూ రిపేర్లు**

**అయినా ఆదాయం అంతంత మాత్రమే**

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

రాష్ట్ర ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకం ప్రారంభించినప్పటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 9వ తేదీ నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఎలాంటి రుసుం చెల్లించకుండా రాష్ట్రంలో ఎక్కడికై నా ఉచిత ప్రయాణం కొనసాగించే అవకాశం కల్పించింది. బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరిగినప్పటికీ.. ఆర్టీసీకి ఆదాయం తగ్గింది. అంతేకాకుండా డబుల్ డ్యూటీల కారణంగా ఆర్టీసీ సిబ్బందిపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ట్రిప్పుల సంఖ్య పెరగడంతో బస్సులకు తరచూ రిపేర్లు అవుతున్నాయి.మెదక్ రీజియన్ పరిధిలో నారాయణఖేడ్, జహీరాబాద్, సంగారెడ్డి, మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్- ప్రజ్ఞాపూర్ డిపోలు ఉన్నాయి. ఈ 8 డిపోల్లో 593 బస్సు సర్వీసులు ఉండగా అందులో ఎక్స్‌ప్రెస్ సర్వీసులు 147, పల్లెవెలుగు 389, లగ్జరీ, సూపర్‌లగ్జరీ బస్సులు 57 కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఈ బస్సుల్లో సగటున 2.40లక్షల మంది ప్రయాణిస్తున్నారు. వీరిలో 1.50లక్షల మంది మహిళలే కావడం గమనార్హం. మహిళలకు ఉచిత ప్రయాణం హామీ అమలుకు ముందు నిత్యం సగటున ప్రయాణికులు 1.70లక్షలు మాత్రమే ప్రయాణించేవారు. 8 డిపోల పరిధిలోని బస్సులు నిత్యం 2.05 లక్షల కిలోమీటర్ల మేర నడిపించేవారు.



మహిళలకు ఉచిత ప్రయాణ పథకానికి ముందు నిత్యం ఆదాయం రూ.94.55లక్షలు. ఇప్పుడు రూ.1.29కోట్లకు చేరింది. ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) గతంలో 74.09 ఉండగా ఇప్పుడది 105.92కి పెరిగింది. అయితే బస్సుల్లో టికెట్ల ద్వారా వచ్చే నగదు తగ్గిపోయింది. కేవలం ప్రభుత్వం ఇచ్చే రీయింబర్స్‌మెంట్ పెరిగింది.

### ఆర్టీసీ సిబ్బందిపై పెరిగిన పని ఒత్తిడి

బస్సుల్లో రద్దీ పెరగడంతో ట్రిప్పుల సంఖ్య కూడా పెంచారు. దీంతో ఆర్టీసీ సిబ్బందికి డబుల్ డ్యూటీలు, ఓవర్ డ్యూటీలు చేయాల్సి వస్తుంది. ఇందుకనుగుణంగా సిబ్బంది లేకపోవడంతో వారిపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. అంతేకాకుండా కొందరు అనారోగ్యాల పాలవుతున్నారు.

### ఇవీ నిత్య కష్టాలు..

ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా సర్వీ సులు, కార్మికుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం సైతం సంస్థ మనుగడుకు వెనువెంటనే రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని కార్మికుల వర్గం కోరుతుంది.

## సూపర్ మార్కెట్‌లో భారీ చోరీ..

**15 లక్షల నగదు అపహరణ..**



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లి చౌరస్తాలో గల అన్నపూర్ణ సూపర్ మార్కెట్ లో ఆదివారం రాత్రి చోరీ జరిగినట్లు సీఐ వీరయ్య తెలిపారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూపర్ మార్కెట్ పైన వున్న ఇనుప రేకులు తొలగించి, పిఓపి కట్ చేసి దొంగతనానికి పాల్పడ్డారని, దుకాణంలోని కౌంటర్లో గల 15 లక్షల రూపాయలు దొంగిలించబడినట్లు తెలిపారు. బ్యాంకులు వరుసగా సెలవులు ఉండడంతో సూపర్ మార్కెట్లో కూడ బెట్టిన డబ్బులు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకుపోయారని మార్కెట్ యజమాని సుధీర్ ఫిర్యాదు చేయడం జరిగిందని సీఐ వీరయ్య తెలిపారు. సంఘటన స్థలానికి బోధన్ ఏసిపి శ్రీనివాస్ చేరుకొని దుకాణాన్ని పరిశీలించారు. సూపర్ మార్కెట్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## వాహనచోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ చౌరస్తా వద్ద సోమవారం ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్ వాహన దారులకు హెల్మెట్ ధరించడం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు వాహనాలకు సంబంధించిన పత్రాలను వెంటపెట్టుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పక వాడాలని, సరైన పత్రాలు లేనివారికి జరిమానాలు విధించడం జరిగిందని తెలిపారు.వాహనదారులు హెల్మెట్ ధరించుకొని తమ ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. హెల్మెట్ భారం కాదని అది మన బాధ్యత అని తెలిపారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ లు ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు



**లి మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం విద్యార్థులకు సకాలంలో అందించాలి**

**ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు**

**కౌడిపల్లి మండలం తునికి బీసీ పాఠశాల మరియు గురుకుల కళాశాలను**

**ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

బీసీ పాఠశాల, కళాశాల ఉన్న ప్రతి విద్యార్థి సమగ్రాభివృద్ధికి అధికారులు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కౌడిపల్లి మండలం తునికి బీసీ గురుకుల పాఠశాల మరియు కళాశాలను రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంట గది, భోజన శాల, డార్మెంటరీ లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పాఠశాల, కళాశాలలో ఉన్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వం నిర్దేశించిన మెన్యూ ప్రకారం పౌష్టికాహారాన్ని ప్రతి విద్యార్థికి అందించాలని, విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని సకాలంలో అందజేయాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై రెగ్యులర్ గా చెక్ అప్ చేయాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను అదనపు కలెక్టర్ పరీక్షించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిబాబు తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజావాణి విజ్ఞప్తులు సత్వరమే పరిష్కరించాలి



**ప్రజావాణిలో 63 దరఖాస్తులు స్వీకరణ**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ సమస్యలపై ప్రజావాణికి వచ్చే ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ఫిర్యాదీదారులతో మమేకమై వారి సమస్యలను సావధానంగా పరిశీలించి పరిష్కార దిశగా కృషి చేయాలని, నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. పరిష్కరించుటకు వీలులేని పక్షంలో తదుపరి చర్యల కోసం వారికి అర్థమయ్యే విధంగా సూచనలు అందించాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 63 విజ్ఞప్తులను స్వీకరించారు. అందులో రుణమాఫీ-22 ,ధరణి -19, పింఛన్- 4 , ఇతర సమస్యలు-22, మొత్తం -63 దరఖాస్తు వచ్చాయి. ఈ ప్రజావాణి లో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (20-08-24)MA_times of varha main (13-2).qxd 8/20/2024 6:32 AM Page 3



## అక్కచెల్లెల్లందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షల తెలిపిన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరీ సతీష్ రెడ్డి

**అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ...అందరూ ఆనందంగా జరుపుకోవా లి మహిళల రక్షణ, భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుంది..శేరి సతీష్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం మహిళలందరికీ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మానవ సంబంధాల్లోని పవిత్రమైన సహోదరభావాన్ని బలోపేతంచేసే రక్షా బంధన్ (రాఖీ పండుగ) అని అన్నారు.ఈ పండుగను అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు.. అక్కతమ్ముళ్ల , అన్నా చెల్లెల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని.. సోదరుడు సోదీరి మణుల అనురాగానికి సంకేతమైన ఈ పండుగను కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా జరుపుకుంటారని అన్నారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. మహిళల సాధికారతతో పాటు మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు. మహిళల రక్షణ, భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని అన్నారు. అదేవిధంగా పండుగను చక్కటి వాతావరణంలో కుటుంబ సభ్యుల మధ్యన ఆనందంగా సంతోషకరంగా జరుపుకోవాలని అన్నారు.

## న్యాయవాదిపై దాడి చేసిన వారి మీద చర్యలు తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

న్యాయవాది సంతోష్ మీద దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బోధన్ న్యాయవాదులు డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరంలోని కూకట్ పల్లి లో న్యాయవాది సంతోష్ పై జరిగిన దాడిని ఖండిస్తూ పోలీసుల తీరుకు నిరసనగా రాష్ట్ర బార్ కౌన్సిల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ఆదివారం హైదరాబాద్ నగరంలో న్యాయవాది సంతోష్ పై ఒక కేసులో దాడికి పాల్పడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే న్యాయవాదిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు హనుమంతరావు, సంగం, వాజిద్ హుస్సేన్, ముస్తాక్, శంకర్, నవాజ్, ధర్మయ్య, ఈశ్వర్, ప్రకాష్, మోసిన్, మారుతి రావు ఖన్నా తదితరులు పాల్గొన్నారు

## సోదర భావానికి ప్రతీకగా ప్రతి ఏటా జరుపుకునే పండుగ రక్షాబంధన్



**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెదక్ బాలసదనం బాలికలు సుమారు 16 మంది జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గారికి రాఖీ కట్టారు ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సోదర భావానికి ప్రతీకగా ప్రతియేటా జరుపుకునే రక్షా బంధన్ (రాఖీ పండుగ) అని అన్నారు రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ రాహుల్ రాజ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ రాఖీ పండగను సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు కలెక్టర్ . తమ సోదరీమణులకు ఏ ఆపద రాకుండా ఎల్లవేళలా అండగా నిలబడతామని సోదరులు భరోసాను అందించడం ఈ పండుగ విశిష్టత అని గుర్తు చేశారు. అక్కా, చెల్లెళ్ళ రక్ష తమ గురుతర బాధ్యత అని రక్షాబంధన్ కర్తవ్యాన్ని గుర్తు చేస్తుందన్నారు. సోదరభావంతో, ప్రేమానురాగాలతో ప్రతి సంవత్సరం శ్రావణ మాసం పౌర్ణమి నాడు రాఖీలు కట్టుకుంటూ జరుపుకునే ఈ వేడుక భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల ఔన్నత్యాన్ని యావత్ ప్రపంచానికి చాటుతుందన్నారు. రాఖీ పౌర్ణమి వేడుక ప్రజల మధ్య ఆత్మీయతను మరింతగా పెంపొందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి, బ్రహ్మాజీ, డిసిపిఓ కరుణ, గంగాధర్, చైల్డ్ హెల్ప్ లైన్, భరత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించడం సామాజిక బాధ్యత



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని ఎరాజ్ పల్లి గ్రామంలో బోధన్ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో గ్రామంలోని యువతకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం సాయంత్రం గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రూరల్ ఎస్సై రాజశేఖర్ రోడ్డు ప్రమాదాల నివారణ లో హెల్మెట్ అవశ్యకత గురించి, డయల్ 100, సైబర్ నేరాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యతని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో సోమవారం రాఖీ పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోదరీ సోదరుల ఆప్యాయత అనుబంధానికి రక్షాబంధన్ అద్దం లాగా నిలుస్తుంది. ఇట్టి బంధాన్ని పురస్కరించుకొని అన్న తమ్ముళ్లకు అక్క చెల్లెళ్లకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదమ్ములా ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారికి మిఠాయిలు తినిపించారు. ఆనందోత్సవాల మధ్య వేడుకలు జరుపుకున్నారు.

## జిల్లా ఫిషరీస్ శాఖ అధికారికీ సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త-మెండోర

శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు మార్కెటింగ్ కో-ఆపరేటివ్ అధ్యక్షులు. తోకల సాగర్ (రెంజర్ల) నూతనముగా పదవి బాధ్యతలు స్వీకరించినందున (జిల్లా నిజామాబాద్) మత్స్యశాఖ అధికారి శ్రీ ఆంజనేయులను శాలువా పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి రాము. డైరెక్టర్స్ శ్రీధర్ నవీన్ కిరణ్. శ్రీను. తదితరులు పాల్గొన్నారు

## ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

శ్రావణమాసం మూడవ సోమవారం, పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు హరికాంత్ చారి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తుల కొరకు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పూజ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, కౌన్సిలర్లు శరత్ రెడ్డి,శ్రీకాంత్ గౌడ్, ధూప్ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాము,విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాలేదని బ్యాంక్ ముందు రైతుల నిరసన







టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీలో భాగంగా మూడవసారి కూడా లిస్టులో పేరు లేకపోవడం పట్ల సిండికేట్ బ్యాంక్ ముందు రైతులు సోమవారం నిరసన చేపట్టారు. ఎడపల్లి మండలంలోని మంగల్ పహాడ్ గ్రామానికి చెందిన సుమారు 50మంది రైతులు తమకు మూడోసారి కూడా లిస్టులో పేరు రాకపోవడం పట్ల రుణమాఫీ విషయంలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిండికేట్ బ్యాంకు ఎదుట నిరసన తెలుపుతూ ఆందోళన బాట పట్టారు.విషయం తెలుసుకున్న ఏవో సిద్ధిరామేశ్వర్ ఎస్సై వంశీకృష్ణారెడ్డి ఘటన స్థలానికి చేరుకొని రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ...మూడోసారి కూడా లిస్టులో పేరు రాకపోవడం బ్యాంకర్ల నిర్లక్ష్యమే అని రైతుల వివరాలు ఆన్లైన్లో డాటా నాట్ ఫౌండ్ అని చూపిస్తుందని ఏవో తెలిపారని అన్నారు.. సిండికేట్ బ్యాంక్ కు వెళ్లి అధికారులు అడగగా రుణమాఫీ పైసలు జమకాలేదని వ్యవసాయ అధికారులు దగ్గర అడగాలని సూచించారు. వ్యవసాయ అధికారులు బ్యాంకర్ల వద్దకు వెళ్లాలని బ్యాంకర్లు వ్యవసాయ అధికారుల వద్దకు వెళ్లాలని చెబుతున్నారని, ఇది ముమ్మాటికీ బ్యాంకర్ల తప్పిదమే అని పేర్కొన్నారు. గ్రామంలో సుమారు 154 మంది రైతులకు రుణమాఫీ ఇప్పటివరకు కాలేదని సిండికేట్ బ్యాంక్ మేనేజర్ మాత్రం 67మందికి మాత్రమే కాలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం అర్హులైనరైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని రైతులు అధైర్య పడకుండా కొన్ని రోజులు వేచిచూడాలని ఏవో సిద్ధిరామేశ్వర్ విజ్ఞప్తి చేశారు.

TIMES OF VARTHA (20-08-24)MA_times of varha main (13-2).qxd 8/20/2024 6:32 AM Page 4



## ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

మండల కేంద్రంలో జరిగిన సోమవారం ప్రజావాణి లో వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాల మేరకు ప్రజావాణి నిర్వహించారు. మండలానికి వచ్చిన సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరిస్తామని మండల ఎమ్మార్వో శివప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, టి ఏ, రాజు,ఐకెపి సీసీ శ్రీనివాస్, హెల్త్ డిపార్ట్మెంట్ రాణి, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలిల రాఖీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం, ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలో ని శ్రీ భక్త మార్కండేయ మందిరంలో పద్మశాలి సంఘం సభ్యుల రాఖీ వేడుకల్లో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు లు పాల్గొని వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి రక్ష బంధన కార్యక్రమం దత్తు మహరాజ్ రాందాసి గ్రామ పురోహితుల అర్చకత్వంలో రక్ష బంధనం తో పాటు యజ్ఞోపవిత ధారణ గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాఖీ పండుగ మహాభారతం నుండి ప్రారంభమైందని తెలియజేశారు. ఈ పండుగను అప్పటినుండి ఇప్పటివరకు కొనసాగుతూనే ఉందని, ఈ పండుగను పద్మశాలి కుల దైవమైన భక్త మార్కండేయ సమక్షంలో జన్జరాలు వేసుకొని రాఖీ కట్టుకోవడం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ప్రతిసారి ఈ కార్యక్రమానికి నన్ను తప్పక పిలుస్తారు. నేనెప్పుడూ కూడా పద్మశాలిలకు, బాన్సువాడ ప్రజలకు అండదండలుగా ఉంటూ సేవ చేస్తూనే ఉన్నాను. సంఘ సభ్యులు విజ్ఞప్తి మేరకు పద్మశాలి కళ్యాణ మండపం నిర్మాణానికి నేను మొదట విడుతగా 25 లక్షలు ఇవ్వడం జరిగింది. రెండో విడత 35 లక్షలు ఇవ్వడం మొత్తం 60 లక్షలు కళ్యాణ మండపం నిర్మాణానికి ఇవ్వడం జరిగింది. మొదటి 25 లక్షలు మంజూర పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కళ్యాణ మండపం నిర్మాణానికి ఈ 60 లక్షల సరిపోకుంటే మొత్తం నిర్మాణాన్ని కావాల్సిన నిధులు తప్పకుండా మంజూరు చేస్తానని తెలియజేశారు. అనంతరం ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ పద్మశాలీలు ఈ రాఖీ కార్యక్రమానికి అతిథిగా మమ్ములను పిలిచినందుకు ధన్యవాదాలు తెలియజేశారూ. పద్మశాలిలకు ఎప్పుడూ ఏ రకమైన సహాయ సహకారాలు కావాలన్నాతప్పకఅందిస్తానని ,అదేవిధంగా పద్మశాలీలకు ఎవరికైతే ఇల్లు లేవో వాళ్లకు ఖాళీ స్థలం ఉంటే ఐదు లక్షలు ఇందిరమ్మ కార్యక్రమం కింద మంజూరు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. మీ కళ్యాణ మండపం పూర్తి చేయడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు కన్వీనర్ అంజిరెడ్డి, బాన్సువాడ సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు నార్ల సురేష్, నార్ల రవీందర్, ఖాలిక్ ,బోడ భాస్కర్ మరియు మున్సిపల్ చైర్మన్ జనరల్ గంగాధర్, సంఘ పద్మశాలి సంఘం అధ్యక్షులు జిల్లా కాశీనాథ్, గూడ శ్రీనివాస్, నందల రామచందర్, సంఘ సభ్యులు గెంట్యాలబాలకృష్ణ , అచ్చు కట్ల జీవన్, ముదిగొండ బాలరాజు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.



## ఎడపల్లి మండలంలో భారీ వర్షం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఉదయం నుండి ఉక్కపోతగా ఉండి ఒక్కసారిగా భారీ వర్షం కురియడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.రాఖీపౌర్ణమి సందర్భంగా ప్రయాణించే వారికి వర్షం ఆటంకంగా మారింది. ఎడపల్లి మండలంలో మధ్యాహ్నం సమయంలో ఎండతో ఉక్కపోతగా ఉండగా ఒక్కసారిగా వర్షం కురియడంతో జనజీవనం స్తంభించింది.సుమారు గంటన్నర పాటు భారీ వర్షం కురియడంతో చెరువులు కుంటలు నీటితో కళకళలాడుతున్నాయి. భారీవర్షంతో ఉక్కపోతతో ఉపశమనం కలిగిందని జనాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## రాఖీ కట్టిన మంత్రి సీతక్క



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క రాఖీ కట్టారు. బిక్కనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి హైదరాబాదులోని మంత్రి సీతక్క నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చాలు అందజేసి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి సీతక్క రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని భీమ్ రెడ్డికి రాఖి కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మిఠాయిలు తినిపించారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక అయినా రాఖీ పౌర్ణమి వేడుకలు చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పుట్టింటి నుంచి మెట్టినింటికి వెళ్లిన చెల్లెళ్లు అన్నలకు, తమ్ముళ్లకు, రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి ఈ బంధం జన్మజన్మలు కొనసాగాలని ఆశీర్వాదం పొందారు. మరికొందరు రాఖీ కట్టిన అక్క చెల్లెళ్లకు చీరలు ఇచ్చి ఒడి బియ్యం పోసి సంతోషంగా ఉండాలని దీవించారు. చిన్నారులు కూడా ఒకరికొకరు రాఖీలు కట్టుకొని తమ ఆనందాన్ని చాటారు. మతసామరస్యాన్ని చాటి చెప్పిన రాఖీ పౌర్ణమి సోమవారం జరిగిన రాఖీ పౌర్ణమి వేడుకల్లో తోబుట్టువులే కాకుండా తన ఇరుగుపొరుగు వారిని కూడా సోదరులుగా భావించి రాఖీలు కట్టారు. అందులో భాగంగా చంద్రుగొండ మండలం సూర్య రిపోర్టర్ ఎస్కే జాఫర్ ఇంటికి మండల మెడికల్ ఆఫీషర్ డాక్టర్ కనకం తనూజా వెళ్ళి జాఫర్ కు రాఖీ కట్టి కులాలు వేరైనా మతాలు వేరైనా మనమంతా ఒక్కటేనని మరోసారి మత సామ్రస్యాన్ని చాటుకున్నారు.

## డివిజన్ ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియ జేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకునే రాఖీ పండుగ సందర్భంగా 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కి, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ కు కార్పొరేటర్ కార్యాలయంలో అడపడుచులందరు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ళు అక్కాతమ్ముళ్ళ మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగకు ఎంతో విశిష్టత ఉందని అన్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ రాఖీ పండుగను జరుపుకుంటారు అన్నారు. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి ఎప్పుడూ అన్న తనకు రక్షగా, తాను అన్నకు అండగా ఉండాలని కోరుకుంటుంది. సోదరి కట్టిన రక్షాబంధనాన్ని స్వీకరించిన అన్న తానెప్పుడూ చెల్లెలికి రక్షగా ఉంటానని రాఖీ ద్వారా తెలియజేస్తారని గుర్తుచేశారు. రాఖీ కట్టిన సోదరీమణులు అందరికి కార్పొరేటర్ బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృష్ణా రావు క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు..

### సోదర సోదరీమణుల ఆప్యాయతను తెలియచెప్పే పండుగ రాఖీపూర్ణిమ... కృష్ణా రావు

### మహిళ లకు ఎమ్మెల్యే కృష్ణారావు చీరలు కానుక అందించారు..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు రాఖీ కట్టారు.. ముందుగా మాధవరం కృష్ణారావు సోదరిమణి రమాదేవి రాఖీ కట్టి సోదరుడిని ఆశీర్వదించారు. అనంతరం రాఖీ పౌర్ణమి వేడుకలు క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా వచ్చిన సోదరీమణులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చీరలు కానుక అందించారు.. సోదర సోదరీమణుల ఆప్యాయతను తెలియచెప్పే పండుగ రాఖీపూర్ణిమనీ ఈ సందర్భంగా ప్రతి ఆడపడుచు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు..

## బాలనగర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో రక్షాబంధన్ వేడుకలు


### ఇంచార్జ్ బండి రమేష్ కి రాఖీ కట్టి తమ అభిమానాన్ని చాటుకున్న మహిళా నాయకురాళ్లు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గం బాలనగర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో రక్షాబంధన్ వేడుకలు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కి రాఖీ కట్టి తమ అభిమానాన్ని వ్యక్తపరిచిన నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు అభిమానులు. రాఖీ కట్టి, స్వీట్స్ పంచిపెట్టిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్ళు కార్యకర్తలు. రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరావు లక్ష్మయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రైతుల యొక్క రుణమాఫీ సందేహాలను విజ్ఞప్తులను స్వీకరించండి



### జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

రైతుల యొక్క రుణమాఫీ సందేహాలను విజ్ఞప్తులను మండల వ్యవసాయ అధికారులు స్వీకరించాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు రైతు రుణమాఫీ కి సంబంధించిన సమస్యలపై జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారులు రేపటినుండి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తప్పనిసరిగా ఆఫీస్ నందు ఉండి రైతుల యొక్క రుణమాఫీ సందేహాలను విజ్ఞప్తులను స్వీకరించాల్సిందిగా జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశించారు రుణమాఫీ కి సంబంధించిన ఆధార్ మిస్ మ్యాచ్ ఫ్యామిలీ గ్రూప్ ఇన్ అగ్రికల్చర్ పాసుబుక్ సంబంధించి కరెక్షన్ చేయాల్సిన విధానం ఇంకా రుణమాఫీ సైట్ నందు రానందున అప్పటివరకు ఆధార్ కార్డు వివరాలు ఫ్యామిలీ మెంబర్స్ ఆధార్ కార్డు వివరాలు పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు సేకరించి ప్రత్యేక రిజిస్టర్ రేపటినుండి మైంటైన్ చేయాల్సిందిగా జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశించారు

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా జన్మదిన వేడుకలు

### శివానంద రేహబిలేషన్ సెంటర్ నందు పేషెంట్ లందరికీ పళ్ళు పంపిణీ చేసిన సతీష్ ఆరోరా మిత్ర బృందం



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా జన్మదిన శుభ సందర్భంగా వారి మిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కెపిహెచ్బి లో గల ఆఫీస్ వద్ద కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ఈ సందర్భంగా శివానంద రేహబిలేషన్ సెంటర్ నందు పేషెంట్ లందరికీ పళ్ళు పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో శివానంద రెహబులేషన్ సెంటర్ హెడ్స్ అనంత రెడ్డి డాక్టర్ యోబు పాల్గొన్నారు అదేవిధంగా శివానంద రెహబులేషన్ సెంటర్ నందు పేషెంట్ లందరికీ పళ్ళు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది రోడ్ నెంబర్ 3 ఆఫీసు వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది. పవన్ ,వెంకటేష్ ,మురళి, శరత్, శ్యామ్ , శ్రీనివాసరాజు, శ్రీనివాస్ చౌదరి,సత్య ప్రకాష్, చిన్న ప్రకాష్, నాగేశ్వరావు, వంశీ, లక్ష్మణ్ ,పాతూరు గోపి, రాజేష్ ,సాయి, సుభాష్ గౌడ్, రవీందర్ రెడ్డి, పృథ్వీరాజ్ , రమేష్ చౌదరి,రావెల్, మోజేష్, దినేష్ ,ప్రభాకర్ , వెంకటరెడ్డి, నాని, దేవా, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (20-08-24)MA_times of varha main (13-2).qxd 8/20/2024 6:32 AM Page 5



# వైద్య విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి




**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి

కోల్ కత్తా లో వైద్య విద్యార్థిని పై కామాంధులు అత్యాచారం జరిపి ఆపై హత్య చేయడం దురదృష్టకరమని సభ్య సమాజం తలదించుకునేలా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ అత్యాచార ఘటనకు పాల్పడిన కామాంధులను చట్టరీత్యా కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. సిపిఐ అనుబంధ ప్రజా సంఘాలు, యువజన విద్యార్థి మహిళ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ 3 భూ పోరాట కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు వారు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు తగిలి మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య వినోద్, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి వట్టి నవనీత, బి ఓ సి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్, మండల పార్టీ నాయకులు పుల్లయ్య, సైదులు, ఆవుల యాదగిరి, దేవమ్మ, అనసూయ, నాగరాజు, కవిత, సుభద్ర, వీరేష్, గణేష్, భాను, నరేష్, సువర్ణ, క్రాంతి, మోహన్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచం ఫోటోగ్రఫీ దినోత్సవం



**- పాల్గొన్న ఎస్ఐ స్వప్న**

టైమ్స్ ఆఫ్ వార్త-చంద్రుగొండ

ప్రపంచ ఫోటో్గ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం చంద్రుగొండ మండల కేంద్రం లో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రుగొండ సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న పాల్గొని కేకును కట్ చేసి ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు గుర్రం సురేష్ బాబు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నిరుపేద ఫోటోగ్రాఫర్లను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు, ఫోటోగ్రాఫర్లకు బ్యాంకు నుండి సబ్సిడీ ద్వారా రుణాలు అందించాలన్నారు. ఫోటోగ్రాఫర్స్ ప్రోగ్రామ్స్ శుభకార్యాల కోసం హడావిడిగా వెళ్లే క్రమంలో పోలీసులు వారు ఆపి ఇబ్బందులకు గురి చేయకుండా సంఘం తరపున ఇచ్చిన ఐడీ కార్డు ని చూసి వదిలేయాలని ఎస్సైను కోరారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం ప్రధాన కార్యదర్శి గుగులోతు హనుమ, కోశాధికారి బండ్ల నాగరాజు (చంటి), సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## మాదాపూర్ డివిజన్ మౌళికవసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మాదాపూర్ డివిజన్ పరిధిలోని జూబ్లీ గార్డెన్ నందు స్థానికంగా నెలకొన్న సమస్యలను కాలనీ సభ్యులతో కలిసి పరిశీలించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ మాదాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని తెలిపారు మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్/శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ మాదాపూర్ డివిజన్ పరిధిలోని జూబ్లీ గార్డెన్ నందు జి.హెచ్.ఎం.సి ఏ.ఈ ప్రశాంత్,ట్రాఫిక్ సిబ్బంది/కాలనీ సభ్యులతో కలిసి పర్యటించారు,చేపట్టాల్సిన నాల అభివృద్ధి పనులు పరిశీలించారు కాలనీలో నూతనంగా నిర్మించాల్సిన సీసీ రోడ్డు పనులను స్థానికులు జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు..
ఈ కార్యక్రమంలో రమణ రెడ్డి,సుధీర్,రాంబాబు,రవి కుమార్,శ్రీనివాస్,వెంకటేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..

## బాన్సువాడ అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి ఆధ్వర్యంలో రైతు రుణమాఫీపై రచ్చబండ మహొత్సవం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం ఉదయం 10 గంటలకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ విషయంలో మాటతప్పిన విషయాన్ని నిరసిస్తూ బాన్సువాడ అంబేద్కర్ చౌరస్తాకు వద్ద రచ్చ బండ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు యాదవ్ రాష్ట్ర ప్రభుత్వం గత మూడు విడుతాలాగా రుణమాఫీ చేసినప్పటికీ రుణమాఫీ పూర్తిగా మాఫీ జరగలేదు. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్ సమయంలో 2 లక్షల వరకు పూర్తిగా మాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు ఆంక్షలు పేరిట కొద్ది మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించింది. దీనిని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బాన్సువాడ అంబేద్కర్ చౌరస్తా వద్ద రుణమాఫీ కానీ రైతుల వివరాలు సేకరించి ఈ నెల 21 తారీఖున కలెక్టర్ కి పూర్తి వివరాలు అందజేయడం జరుగుతుంది. బాన్సువాడ నియోజకవర్గంలో ఉన్నటువంటి రుణమాఫీ కానీ రైతులందరూ మీ పూర్తి వివరాలు అందజేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నట్లు ఆయన ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

## దిక్కుతోచని దీనస్థితిలో అపన్న హస్తం కోసం ఎదురుచూపు



టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండలం కర్విరాల గ్రామానికి చెందిన వగలగాని మహేష్..అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నాడు....అసలే పేదరికం, చిన్నతనం లోనే మహేష్ తండ్రిని కోల్పోయాడు.తల్లి, కొడుకు కూలి పనిచేసుకుంటూ చెల్లె పెళ్లి చేశారు....మహేష్ కుటుంబ కష్టాలు బాధలూ తెలుసుకొని బ్రతుకు తెరువు కోసం చెన్నై వెళ్ళారు...మహేష్ బియ్యం షాపులో పని చేస్తున్నాడు. తల్లి ఇండ్లల్లో పనిచేసుకుంటున్నారు... మంచిగా వుంటున్న సమయంలోనే మహేష్ పెళ్లి కూడా చేసుకున్నాడు. ఇంతలో మాయదారి జబ్బు మహేష్ వెంట పడింది. మహేష్ కి రెండు కిడ్నీలు ఒకేసారి చెడిపోయాయి... చెన్నై లో పలు హాస్పిటల్ తిరిగిన లాభం లేక సొంత గ్రామానికి వచ్చారు... హైదారాబాద్ గాంధీ హాస్పిటల్లో రెండు నెలల పాటు వున్న కిడ్నీ దొరక్క, డయాలసిస్ వరకి రెండు సార్లు పెట్టుకోవాలి అని చెప్పడంతో అక్కడినుండి సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కి వచ్చారు... కొన్ని రోజులకు ఆరోగ్యం క్షీణిస్తూ వుండడంతో వారానికి మూడసార్లు డయాలసిస్ చేయాలని చెప్పడం జరిగింది.... మహేష్ భార్య విడాకులు ఇచ్చి వెళ్లి పోయింది....తల్లి కూలి పనులకు వెళ్తూ కొడుకుని కాపాడుకుంటూ వస్తుంది....అతని తల రాత ఏమో కానీ తల నస్తుందని హన్మకొండ హాస్పిటల్ కి వెళ్తే బ్రెయిన్ లో మచ్చ అని చెప్పడంతో దిక్కు తోచని స్థితిలో తల్లి..,కొద్ది రోజులకి కడుపులో మంట, ఛాతిలో నొప్పి అని హాస్పిటల్ కి వెళ్తే (హృదయం)గుండె సాగిందని డాక్టర్ చెప్పడంతో.... దిక్కులేని స్థితి లో కుంటంబం, కొడుకు నీ కాపాడుకోవడం కోసం తల్లి దాతల సహాయం కోసం ఎదురుచూస్తుంది....దయచేసి కన్న తల్లి బాధ అర్ధం చేసుకొని తోచిన సహాయం చేయగలరు ఫోన్ పే గూగుల్ పే 9618278911

## బాన్సువాడలో నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఆగస్టు 20, 2024 తేదీన బాన్సువాడ పట్టణంలో జరిగే ఈ క్రింది కార్యక్రమాలలో పాల్గొంటారు. 1. 10 ఉదయం జడ్పీ హైస్కూల్ (బాలికల) ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభం. 2. 11 గంటలకు ఉదయం జడ్పీ హైస్కూల్ (బాలుర) పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభం. 3. మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో "సెలబ్రేషన్ ఆఫ్ సక్సెస్" కార్యక్రమంలో పాల్గొంటారు అని బాన్సువాడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వర్గాలు తెలిపాయి. ఆ సమయంలో అందుబాటులో ఉన్న కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు, సకాలంలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి రాఖీ కట్టిన అక్క దొడ్ల సత్యవతి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం బాన్సువాడ లోని నివాసంలో మాజీ శాసన సభాపతి,మాజీ మంత్రి, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి కి రాఖీ కట్టిన అక్క దొడ్ల సత్యవతి..అక్కా-తమ్ముడు, అన్నా-చెల్లెలు అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ, ఆడబిడ్డలు అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన పోచారం శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## సింగరేణి ఉత్పత్తి సాధనలో సూపర్వైజర్ల కృషి




**ఏరియా జిఎం జి దేవేందర్**

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి సాధించిన ఉత్పత్తిలో ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ల కృషి ఎంతగానో ఉందని ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. పట్టణంలోని పాలచెట్టులో కల ఏరియా జివిటిసి లో ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లకు నిర్వహిస్తున్న స్ట్రక్చర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కార్యక్రమానికి సోమవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం దేవేందర్ మాట్లాడుతూ, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించడం కోసం సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఏరియాలోని 90 మందికి 12 రోజులపాటు మూడు దఫాలుగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లు ట్రైనింగ్ కార్యక్రమానికి విచ్చేసిన ఓవర్ మెన్లు, సివిల్ సూపర్వైజర్లు, ఎలక్ట్రికల్ ఫోర్ మెన్లు, మెకానికల్ ఫోర్ మెన్లు, అండర్ మేనేజర్లు ఈ కార్యక్రమాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ట్రైనింగ్ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని, వారికి తగిన సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జిఎం రఘుకుమార్, ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, జివిటిసి యాక్టింగ్ మేనేజర్ అశోక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డికి రాఖీ కట్టిన అక్క పోచారం అరుణ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



రాఖీ పౌర్ణమి సందర్భంగా హైదారాబాద్ లోని నివాసంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్,బాన్సు వాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి కి రాఖీ కట్టిన అక్క పోచారం అరుణ..అక్కా తమ్ముడు, అన్నా-చెల్లెలు అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ, సోదరీమణులకు అందరికీ రాఖీల పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పోచారం భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు



**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. సూర్యాపేట జిల్లాలోని రైతులను ఇబ్బందులకు గురిచెస్తున్న ఇద్దరు తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులను సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కోదాడ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సాయిరాం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి. సుజిత్ పై రైతుల నుండి పలు ఆరోపణలు రావడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోదాడ ఆర్డివో ను విచారణకు ఆదేశించారు. విచారణలో వాస్తవాలు నిజమేనని తేలడంతో కోదాడ తహశీల్దార్ సాయి రాంను బదిలీ చేశారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుజిత్ ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అదే విదంగా సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో పరిపాలన విభాగంలో డిప్యుటేషన్ పై పని చేస్తున్న నాగారం తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ షఫీ, ఉద్యోగుల నుండి పలు ఆరోపణలు రావడంతో విచారణ చేపట్టిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విచారణలో వాస్తవాలు రుజువు కావడంతో సదురు ఉద్యోగిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.





## బైరా పూర్ విట్టళేశ్వరా దేవస్థానంలో దర్శనం..



టైమ్స్ ఆఫ్ వార్త–బాన్సువాడ

రాఖీ పౌర్ణమి సందర్భంగా బాన్స్ వాడనియోజకవ ర్గంశాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి బైరా పూర్ విట్ట ళేశ్వరా మందిరంలో ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ఆయనతో పాటు బాన్స్ వాడ మండల కాంగ్రెస్ నాయకులు బోర్లం శ్రీనివాస్ రెడ్డి, ఇబ్రహీంపేట్ నారాయణ రెడ్డి, దేశాయ్ పేట్ శ్రావణ్ కుమార్, బోర్లం రెడ్డి సంగం అధ్యక్షులు పట్లోళ్ల పర్వం రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్, బోర్లం గ్రామ నాయకులు,మాజీ పార్టీ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు, సయ్యద్ జలీల్, చిన్న సాయిలు, మన్నె రమేష్ ,ఇబ్రహీం పేట్ పండరి, తదితరులు పాల్గొన్నారు

## తుంగతుర్తి 365 జాతీయ రహదారిపై డీసీఎం బోల్తా.. డ్రైవర్ సురక్షితం




టైమ్స్ అఫ్ వార్త–సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి నుండి పయనించే 365 జాతీయ రహదారిపై కూరగాయల లోడుతో డీసీఎం బోల్తా పడింది. అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి ప్రాణహాని జరగలేదు . పూర్తి వివరాల్లోకి వెళితే..... ఈ డీసీఎం అనంతపూర్ జిల్లా నుండి మహబూబాబాద్ జిల్లాకి 200 ల డబ్బాల టమాటాలు, 50 కింటాల పచ్చిమిర్చి సుమారుగా 4 లక్షలు రూపాయలు విలువచేసే కూరగాయలను తరలిస్తుండగా నడిరోడ్డుపై అకస్మాత్తుగా ముందు టైరు పగిలి వాహనం అక్కడికక్కడే పల్టీ కొట్టింది.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త–మందమర్రి



పట్టణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఫోటో భవన్లో నిర్వహించిన వేడుకల్లో ముందుగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించి, అసోసియేషన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం 1989 నుండి ఉమ్మడి తూర్పు అదిలాబాద్ జిల్లా ఫోటోగ్రాఫర్లందరిని ఏక తాటి మీదకు తీసుకువచ్చేందుకు కృషిచేసిన జిల్లాలోని బెల్లంపల్లి పట్టణ సీనియర్ ఫోటోగ్రాఫర్, సంధ్యా ఫోటో స్టూడియో వావిలాల రాజన్న ను శాలువాతో ఘనంగా సన్మానించి, ఫోటోగ్రాఫర్ డే శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్లకొండ కనకయ్య గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రమేష్, నక్క పవన్, కార్యదర్శి పగిడి రాజలింగు, ప్రచార కార్యదర్శులు కందుకూరి శ్రీకాంత్, బన్నీ, శివ, కేశవేణి హరికృష్ణ, కార్యనిర్వహణ కార్యదర్శులు సల్లూరి శంకర్, వంశీ, కామెర గణేష్, మాధురి వెంకటస్వామి, కామెర మహేందర్, విక్టరీ అశోక్, వరుణ్, జయశంకర్, అసోసియేషన్ మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు ఆసంపల్లి రాజబాబు, రవి, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయదారుడి అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త–మంచిర్యాల జిల్లా ప్రతినిధి



ఇటీవల రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలోని బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదైన గంజాయి కేసులో నిందితుడైన రామకృష్ణాపూర్ కు చెందిన పొన్నాల వెంకటేష్ ఇచ్చిన సమాచారం మేరకు మహారాష్ట్ర చంద్రపూర్ లో గంజాయిని విక్రయిస్తున్న చేయి దిలీప్ యాదవ్ ను సోమవారం అరెస్టు చేసినట్లు బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ తెలిపారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన అరెస్టు వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ కే మహేందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 28 లక్షలు దొంగలించిన నలుగురు దొంగల అరెస్ట్

### 24 లక్షల నగదు, 2 బైకులు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం

టైమ్స్ ఆఫ్ వార్త–మంచిర్యాల జిల్లా ప్రతినిధి



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బెల్లంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కారులో నుండి 28 లక్షల రూపాయల అపహరించిన నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి నుండి 24 లక్షల రూపాయల నగదు, రెండు బైకులు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి తెలిపారు. సోమవారం సిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శనివారం బెల్లంపల్లి బజార్ మెయిన్ రోడ్డు పక్కన ఉన్న సత్తెన ఇడ్లీ బండికి చెరువలో నిలిపి ఉంచిన తెలుపు రంగు మారుతి ఎస్–క్రాస్ కారు (టీఎస్ 13 ఈజి 8100)లో నుండి 28 లక్షల రూపాయలు నగదు గల బ్యాగును ఇద్దరు వ్యక్తులు తెలుపు రంగు ఎన్ఎస్–200 బజాజ్ పల్సర్ ద్విచక్రవాహనంపై వచ్చి, దొంగలించుకు పోవడంతో నమోదైన కేసులో రామగుండం సిపి శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి, ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్ పర్యవేక్షణలో, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ దేవయ్య ఆధ్వర్యంలో నిందితులను పట్టుకోవడం కోసం నాలుగు ప్రత్యేకమైన టీంలు ఏర్పాటు చేసి, నిందితులు ప్రయాణించిన మార్గంలో సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి, వాటి ఆధారంగా ప్రత్యేక వాహన తనిఖీ నిర్వహించి, ఆ దొంగతనం కేసు లో నలుగురు నేరస్తులను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. పట్టుబడిన వారిలో ప్రస్తుతం హైదరాబాద్, అత్తాపూర్, భరత్ నగర్ కు చెందిన కార్ డ్రైవర్ పటాలవత్ దాసు, హైదరాబాద్, అత్తాపూర్, కిషన్ బాగ్ కు చెందిన కార్ డ్రైవర్ జోగు అలియాస్ పోతలు శివ, రంగారెడ్డి జిల్లా, శివరాంపల్లి కి చెందిన ప్రైవేట్ ఉద్యోగి ముప్పూరు రాజు, హైదరాబాద్ అత్తాపూర్, రాంబాగ్ నివాసి, ప్రస్తుతం బెల్లంపల్లి కన్నాల బస్తీలో ఉంటూ జొమాటో డెలివరీ బాయ్ పని చేస్తున్న పండుగ రాజు లను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. కాగా పట్లవాత్ దాసు గతంలో ఫిర్యాది అయిన హైదరాబాద్ చెందిన వ్యాపారి బిపిన్ కుమార్ కార్ డ్రైవర్ గా పని చేశాడని, ఆ సమయంలో వారు వ్యాపార కలెక్షన్ కోసం ఎక్కడికి వెళ్తారు, డబ్బులు పెద్ద మొత్తంలో ఎక్కడ కలెక్ట్ చేస్తారనే విషయాన్ని తెలుసుకొని, డబ్బులు దొంగిలించి, జీవితంలో త్వరగా స్థిర పడాలనే దురుద్దేశ్యంతో, డ్రైవర్ గా పని మానేసి, మారుతి ఎస్–క్రాస్ కారు కి నకిలీని తయారు చేసుకుని, తన స్నేహితులైన జోగు, ముప్పూరు రాజు, పండుగ రాజు లతో కలిసి, కారు శుక్రవారం హైదరాబాద్ నుండి బయలుదేరిందన్న విషయం తెలుసుకొని, అదేరోజు రాత్రి మంచిర్యాలకు చేరుకొని, మంచిర్యాలలో కలెక్షన్ కు వచ్చిన వారు తరచు బస చేసే లాడ్జి కి దగ్గరలో గుడిలో రాత్రికి ఉండి, తెల్లవారిన అనంతరం శనివారం నిందితులు ఇద్దరిద్దరుగా రెండు బైకులలో విడిపోయి, డబ్బులున్న కారును వెంబడిస్తూ, బెల్లంపల్లిలో టిఫిన్ సెంటర్ ముందు కారు నిలిపి ఉంచగా, జోగు, దాసు లు బైక్ పై హెల్మెట్, మాస్క్ లు ధరించి వచ్చి, వారి వద్దకు నకిలీ కీ ని ఉపయోగించి, కారులో నుంచి కలెక్షన్ డబ్బులు ఉన్న బ్యాగును దొంగిలించుకొని పోయారు. అనంతరం వారు పాత బెల్లంపల్లి శివారులో గల అటవీ ప్రాంతంలో తలదాచుకుని, సోమవారం ఉదయం టిఫిన్ చేయడానికి, అదేవిధంగా పరిస్థితిని బట్టి హైదరాబాద్ పారిపోవడానికి బెల్లంపల్లికి వస్తుండగా, బెల్లంపల్లి పట్టణంలో బెల్లంపల్లి బస్తీ ప్రభుత్వ కళాశాల వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా, డబ్బు బ్యాగులతో బైకుపై వస్తున్న నిందితులు పట్టు పడ్డారని తెలిపారు. పట్టుబడిన నలుగురు నిందితుల్లో దాసు అనే వ్యక్తి గతంలో ఫిర్యాది వద్ద డ్రైవర్ గా పనిచేసిన అనుభవం ఉన్నందున, వారితో ప్లాన్ చేసుకుని, కారుని ఫాలో అయ్యి, పక్కా ప్లాన్ తో దొంగతనం చేశారని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో దాసు వద్ద నుండి 9 లక్షల రూపాయల నగదు, సెల్ ఫోను, జోగు అలియాస్ పోతలు శివ నుండి 8 లక్షల రూపాయల నగదు, సెల్ ఫోన్, ఒక ఎన్ఎస్–200 బజాజ్ పల్సర్ బైక్, ముప్పూరు రాజు నుండి 4 లక్షల రూపాయల నగదు, సెల్ ఫోన్, ఒక బైక్, పండుగ రాజు నుండి 3 లక్షల రూపాయల నగదు, సెల్ ఫోను, మొత్తం నలుగురి వద్ద నుండి చోరీసత్తు 24 లక్షల రూపాయల నగదు, రెండు బైక్లు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈసందర్భంగా నిందితులు పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ దేవయ్య, కానిస్టేబుల్ ఐ మల్లేశం, మంచిర్యాల సిసిఎస్ కానిస్టేబుల్లు సతీష్, శ్రీనివాస్ లను సిపి నగదు పురస్కారం అందజేసి, అభినందించారు.

## నూతన జిఎం ను సన్మానించిన బిఎంఎస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త–మంచిర్యాల జిల్లా ప్రతినిధి

ఏరియా నూతన జిఎంగా బాధ్యతలు చేపట్టిన జిఎం జి దేవేందర్ ను సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం ఆయన ఏరియాలోని కాసీపేట 2 గనిని సందర్శించగా, ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ ఏరియా ప్రధాన కార్యదర్శి గుర్రం ప్రదీప్, గని పిట్ కార్యదర్శి అచ్చ ప్రదీప్, లు ఆయనకు పుష్పగుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలుపుతూ, శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన ఏరియా ఇంజనీర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏరియా ఇంజనీర్ వెంకటరమణ సైతం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గనిలో నెలకొన్న సమస్యలను ఏరియా జిఎం దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ గనిపై గల మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, గ్రూప్ ఇంజనీర్ రాంప్రసాద్, గని మేనేజర్ జి లక్ష్మీనారాయణ, పిట్ ఇంజనీర్ రఘు, యూనియన్ ఏరియా సంయుక్త కార్యదర్శులు ఓరం వినయ్, బూడిద వెంకటేష్, నాయకులు రాము, అశోక్, శ్యామ్, లింగయ్య, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాసీపేట 2 గని కార్మికుల సమస్యలు పరిష్కరించండి

### సిఐటియు ఆధ్వర్యంలో నూతన జిఎంకు వినతిపత్రం

### నూతన జిఎం ను, ఏరియా ఇంజనీర్ ను సన్మానించిన సీఐటీయు నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త–మంచిర్యాల జిల్లా ప్రతినిధి

ఏరియాలోని కాసీపేట 2 గనిలో పనిచేస్తున్న కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, ఏరియా నూతన జిఎం గా బాధ్యతలు చేపట్టిన జిఎం జి దేవేందర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) నాయకులు కోరారు. ఏరియా నూతన జిఎం గా బాధ్యతలు చేపట్టిన జిఎం జి దేవేందర్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ లు సోమవారం కాసీపేట 2 గనిని సందర్శించగా, ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మిక సమస్యలపై జిఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, గనికి వచ్చే రోడ్డు మార్గం వెంబడి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, సోమగూడెం నుండి వచ్చే రహదారిని బాగు చేయించాలని కోరారు. అదేవిధంగా గని పైన కార్మికులకు సరి పోయేటట్లుగా రెస్ట్ హాల్, బైక్ పార్కింగ్ షెడ్ తో పాటు గని బ్యాంక్ హెడ్ పై షెడ్ ను పెద్దదిగా ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యలపై ఏరియా జిఎం జి దేవేందర్ సానుకూలంగా స్పందిస్తూ, త్వరలో ఈ అంశాలను పరిశీలిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గని పిట్ కార్యదర్శి బుద్ధె సురేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ధనశెట్టి సురేష్, నాయకులు బోయిన రాజ్ కుమార్, విద్యాసాగర్, సూరజ్, మనోజ్, ప్రదీప్, హనుమంతు, సుందర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువలో వైద్య సేవలు

### ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త–మందమర్రి

మండలం, పట్టణంలోని ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయడానికి ఇంటింటికి వైద్య సేవలు కార్యక్రమాన్ని ప్రారంభించామని ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం అయినా పట్టణంలోని 3వ వార్డు, సిఐఎస్ఎఫ్ కాలనీలో పర్యటించారు. ఈసందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, ఇంటింటికి వైద్య సేవలు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ రమేష్ నేతృత్వంలో వైద్య బృందం ప్రతి ఇంటికి వెళ్లి, ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. విష జ్వరాల సంబంధిత ప్రాంతాల్లో ఆరోగ్యం పై ప్రజలకు అవగాహన పెంచడం, ప్రాథమిక వైద్య సహాయం అందించడం, ప్రజలకు ఆరోగ్య సమస్యలపై సలహాలు సూచనలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈపర్యటనలో ప్రత్యేకించి వృద్ధులు, మహిళలు, పిల్లల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, వారికి తగిన వైద్య సలహాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా పట్టణ వైద్య కేంద్రాలకు చేరుకోవడంలో ఇబ్బంది పడే వారికి ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రతి కుటుంబానికి ఆరోగ్య సౌకర్యాలు అందించడమే ప్రధాన లక్ష్యమని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడం గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొక్కల గుట్ట రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



టైమ్స్ ఆఫ్ వార్త–మందమర్రి

మండలంలోని బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ గుడి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మేకల చంద్రశేఖర్ (40) అనే వ్యక్తి మృతిచెందాడు. రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆడ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మేకల వనజ భర్త అయిన మేకల చంద్రశేఖర్ ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించిన పెండ్లికి కారు లో తన బంధుమిత్రులతో కలిసి వెళ్లి, తిరిగి సోమవారం తన స్వగ్రామానికి తిరిగి వస్తుండగా, మార్గమధ్యలో రామకృష్ణాపూర్ పోలీస్టేషన్ పరిధిలోని బొక్కల గుట్ట గాంధారి మైసమ్మ గుడి సమీపంలో రోడ్డు పై కట్టెల లోడుతో, ఎటువంటి ఇండికేటర్స్ వేయకుండా, తగిన జాగ్రత్తలు తీసుకోకుండా, చీకటిలో రోడ్డుపై లారీని నిలిపి ఉంచిన, ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో, కారు నడుపుతున్న మేకల చంద్రశేఖర్ తలకు, చాతిలో బలమైన గాయాలు అయ్యాయని, కారులో ఉన్న అతని స్నేహితులు హుటాహుటిన 108 అంబులెన్స్ ద్వారా మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లేసరికి చంద్రశేఖర్ మృతి చెందాడని తెలిపారు. ఈ మేరకు మృతిని భార్య, మాజీ ఎంపీటీసీ మేకల వనజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

TIMES OF VARTHA (20-08-24)MA_times of varha main (13-2).qxd 8/20/2024 6:32 AM Page 7



## సోమగూడెం రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి



### ఒకరికి తీవ్ర గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లాలోని కాసీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో సోమగూడెం సమీపంలోని కల్వరి చర్చి సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బైర్నేని భద్ర(18), నవనందుల మల్లేష్ (22)ఇరువురు అక్కడికక్కడే మృతిచెందగా, బైర్నేని శంకర్(32) తీవ్ర గాయాల పాలయ్యాడు. కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, కరీంనగర్ డైరీ పాల ప్యాకెట్లను జిల్లాలోని మందమర్రి మండలంలోని అందుగులపేట గ్రామంలో అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనం (టీఎస్ 03 యుడి 1324)లో లోడ్ చేసుకుని, ఊరు మందమర్రి గ్రామానికి చెందిన బైర్నేని భద్ర,బైర్నేని శంకర్, వాహన డ్రైవర్ నవనందుల మల్లేష్ లు వాహనాన్ని అందుగులపేట నుండి బెల్లంపల్లికి తీసుకొని వెళుతుండగా మార్గ మధ్యలో సోమగూడెంలోని కల్వరి చర్చి సమీపంలో వాహన డ్రైవర్ అయిన మల్లేష్ వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో వాహనం అదుపు తప్పి, రోడ్డు పక్కన ఉన్న కల్వర్టు సైన్ బోర్డు, స్పీడ్ లిమిట్ బోర్డు, కల్వర్టు లను ఢీ కొట్టగా, వాహనం బోల్తా పడగా, వాహనంలో వాహన డ్రైవర్ నవనందుల మల్లేష్, బైర్నేని భద్ర, బైర్నేని శంకర్ లు తలకు, ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో వాహన డ్రైవర్ నవనందుల మల్లేష్, బైర్నేని భద్ర లు అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్ర గాయాలపై బైర్నేని శంకర్ ను బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుండి మంచిర్యాల ప్రైవేట్ ఆసుపత్రికి, అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాద స్థలాన్ని మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి సందర్శించి, ప్రమాదానికి గల కారణాలను తనిఖీ చేశారు.

## ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి





### ఏరియా జిఎం జి దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి ఉద్యోగులందరూ కలిసి సమిష్టి కృషితో రోజువారీగా సాధిస్తున్న ఉత్పత్తి లక్ష్యాలను పెంచాలని, ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ సూచించారు. నూతన జనరల్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయన సోమవారం ఏరియాలోని కాసీపేట 2 గనిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను గని అధికారులు పుష్ప గుచ్ఛం అందించి, శాలువతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ గని కార్యాలయంలో గనికి సంబంధించిన వివిధ మ్యాప్ లు, ప్లాన్ లను పరిశీలించారు. అదేవిధంగా సోమవారం రాఖీ పౌర్ణమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏరియా జిఎం కార్యాలయంలో కార్యాలయ మహిళ ఉద్యోగులు ఏరియా జిఎం దేవేందర్ కు రాఖీలు కట్టి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, గని మేనేజర్ జి లక్ష్మీనారాయణ, ఏఐటియుసి గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, గని అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పర్యటించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్





టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, బీజేపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సోమవారం జిల్లాలో పర్యటించారు. కేంద్ర మంత్రి హోదాలో మొదటిసారి జిల్లాకు విచ్చేసిన ఆయనను బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, బిజెపి నాయకులు దండెపల్లి మండలం గూడెం చెక్ పోస్ట్ వద్ద మహిళల మంగళ హారతులతో, ఘన స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు ఆయనకు రాఖీలు కట్టారు. అనంతరం ఆయన గూడెం సత్యనారాయణ దేవస్థానాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం అందజేశారు. అనంతరం హాజీపూర్ మండలం రాంపూర్ లోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో జరిగిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కి నివాసంలో రక్షాబంధన్ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



రక్షా బంధన్ పండగను తెలంగాణ రాష్ట్రంలో అన్నా తమ్ముడు అక్క చెల్లెల అందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుతూ రాఖీ పండుగను పురస్కరించుకొని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్‌కి హైదరాబాద్ పట్టణంలోని తన నివాసంలో రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన- మాజీ జెడ్పీచైర్పర్సన్ గుజ్జ దీపికా యుగేందర్ రావు.

## పేకాట స్థావరాలపై వర్ధన్నపేట పోలీసుల దాడులు

### 5గురిపై కేసులు నమోదు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వర్ధన్నపేట పోలీసులు పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి, 5గురు పేకాట రాయుళ్లపై కేసులు నమోదు చేశారు. సోమవారం వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామ శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు వర్ధన్నపేట పోలీసులు ఎస్సైలు ప్రవీణ్ కుమార్, రాజు ఆద్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సైలు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... కొత్తపల్లి గ్రామంలోని కల్లుమండవా దగ్గరలో ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా వారిపై దాడి చేసి, పేకాట ఆడుతున్న 5గురు వ్యక్తులపై కేసులు నమోదయ్యాయని తెలిపారు. అనంతరం ఆ వ్యక్తులను పట్టుకొని పంచుల సమక్షంలో వారి వద్ద నుండి రూ.10170 రూపాయలు, రెండు సెల్ ఫోన్లు, ఆటలో ఉపయోగించిన పేక ముక్కలను స్వాధీనం చేసుకుని, వారిపై కేసులు నమోదు చేశామని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ దాడులలో రెండవ ఎస్సై రాజు, హెడ్ కానిస్టేబుల్ పీటర్, కానిస్టేబుల్స్ దామోదర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శిగా జడ సతీష్

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శిగా వర్ధన్న పేట మండలం కట్ర్యాల గ్రామానికి చెందిన జడ సతీష్ ను జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ సతీష్ గతంలో ఆర్ఎస్ఎస్‌లో పనిచేసి, ఏబీవీపీలో వర్ధన్నపేట టౌన్ కార్య దర్శిగా, ఏబీవీపీ సికెఎం కాలేజీ అధ్యక్షులుగా, తెలంగాణ ఉద్యమంలో 11 రోజులు జైల్లో గడపడం జరిగిందన్నారు. బీజే వైఎం వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ గా, వర్ధన్నపేట భారతీయ జనతా మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా, వర్ధన్న పేట మండల అధ్యక్షులుగా, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా పనిచేసి పార్టీ పటిష్టత కోసం పనిచేస్తున్నందుకు గాను తనను గుర్తించి, వరంగల్ జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ... నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ కి, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ కి, మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డికి, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కి, ఏబీవీపీ నాయకులకు, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## రాబోయే ఒలింపిక్సే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)..

పిల్లలకు శిక్షణనిచ్చేందుకు వీలుగా ప్రతీ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఒక స్పోర్ట్స్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఆయా పాఠశాలల్లో చదువు కంటే ఎక్కువగా క్రీడలకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఇటీవల ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన దేశాలు, క్రీడాకారుల వివరాలను సేకరించి, వారు పతకాల సాధనకు శ్రమించిన తీరును, ఆయా దేశాలు వారిని ప్రోత్సహించిన తీరును, ఇచ్చిన శిక్షణ తదితరాంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదికను సమర్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇప్పటికే స్కిల్ యూనివర్సిటీకి యంగ్ ఇండియా అనే పేరును పెట్టామని, స్పోర్ట్స్ యూనివర్సిటీకి కూడా అదే పేరును ఖరారు చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయబోయే సమీకృత పాఠశాలలకు కూడా యంగ్ ఇండియా స్కూల్స్ అనే పేర్లనే పెడతామని తెలిపారు. ఈ రకంగా ప్రతీ విషయంలోనూ తెలంగాణ యంగ్ ఇండియాకు బ్రాండ్‌గా మారాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడా నైపుణ్యాల్లో తెలంగాణ ఒక శక్తిమంతమైన రాష్ట్రంగా గుర్తింపు పొందడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలంటూ సీఎం ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

## రూ.31 వేల కోట్లు మాఫీ చేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)..

విడుదల చేయగా.. ఆ నిధులన్నీ వడ్డీకే సరిపోయాయని తెలిపారు.
అనంతరం 2018లో రుణమాఫీ ప్రకటి ంచారని, కానీ.. 2018-19, 2019-20లలో ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని, 2020-21లో 2,96,571 మందికి రూ.408.3 కోట్లు, 2021-22లో 3,88,908 మందికి రూ.1339.5 కోట్లు, 2023-24లో 10,68,779 మందికి మొదటి దశలో 6763 కోట్లు, రెండో దశలో 6,07,641 మందికి 4818 కోట్లు మాఫీ చేశారని వివరించారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే సచివాలయం ఎదురుగా పెడుతున్న రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగించి, ఆ స్థానంలో అంజయ్య విగ్రహాన్ని పెడతామనే కేటీఆర్ వ్యాఖ్యలపై ఉత్తమ్ స్పందిస్తూ "మళ్లీ వస్తే కదా? అధికారం కోల్పోయి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు" అని మండిపడ్డారు.

## రాజీవ్ విగ్రహం తీసేస్తం (మొదటి పేజీ తరువాయి)..)

ఇలా ఎన్ని పేర్లున్నా వాటిని తాము మార్చలేదని చెప్పా రు. కానీ తెలంగాణ తల్లిని అవమానించిన తర్వాత బాధతో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తరలిస్తామని చెప్తున్నామని వివరించారు. ఢిల్లీకి గులాములుగా ఉన్న కాంగ్రెస్ నాయకులకు తెలంగాణ పౌరుషం కలిగిన బిడ్డగా చెప్తున్నానని.. ఆ విగ్రహాలను మార్చే దిశగా ఆలోచన చేస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో రా ష్ట్రంలో రాజీవ్‌గాంధీ, ఇందిరాగాంధీ పేర్లతో ఉన్న పథకాలు, ప్రాంతాల పేర్లను కూడా మా రుస్తామని తెలిపారు. హైదరాబాద్ విమానాశ్రయానికి తెలంగాణ ప్రముఖుడి పేరు పెడతామని వెల్లడించారు. ముంబై విమానాశ్రయానికి ఛత్రపతి శివాజీ, బెంగళూరు విమానాశ్రయానికి కెంపెగౌడ అని పేర్లు ఉన్నాయని.. తెలంగాణకు సంబంధం లేని రాజీవ్‌గాంధీ పేరున్నా తాము తొలగించలేదని గుర్తుచేశారు.

### కాంగ్రెస్ పాలనలో అఘాయిత్యాలు

ఎనిమిది నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళల మీద జరిగిన అఘాయిత్యాలు ఇప్పుడు గుర్తుకు వచ్చినందుకు మంచిదేనని కేటీఆర్ అన్నారు. కొల్లాపూర్‌లో చెంచు మహి ళ, షాద్‌నగర్‌లో దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించినా ప్రభుత్వం దున్నపోతుపై వానప డ్డట్టు వ్యవహరించిందని, మహిళా మంత్రులు స్పందించలేదని మండిపడ్డారు. తమ మాజీ మంత్రులు షాద్‌నగర్‌కు వెళ్లాకే పోలీసులను సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇం కా ఎన్నో అఘాయిత్యాలు, అత్యాచారాలు జ రుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రానికి హోం మంత్రి దిక్కులేరని ధ్వజమెత్తారు. కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్య ఘటనపై ఢిల్లీలో డాక్టర్లు నిందితుడికి తెలంగాణ తరహా శిక్ష విధిం చాలని అడుగుతున్నారని, దటీజ్ కేసీఆర్ అని అన్నారు. సమావేశంలో మాజీ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మా జీ ఎమ్మెల్యేలు గంద్ర వెంకటరమణారెడ్డి, బిక్షమయ్యగౌడ్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, అంజనేయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.
కాంగ్రెస్ సీఎం రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని ఏనాడు అనడని, మహనీయుడు అంబేదర్‌కు కనీసం పూలదండ వేయడని, విగ్రహానికి ప్రముఖ రోజుల్లో లైటింగ్ ఏర్పాటు చేయని కుసంస్కారి అని కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద మెప్పు కావాలంటే.. రాహుల్ దగ్గర మార్కులు కొట్టేయాలనుకుంటే.. గాంధీభవన్‌లోనో, రేవంత్ ఇంట్లోనో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టుకొంటే తమకు అభ్యంతరం లేదని స్పష్టంచేశారు.

## రాయపర్తి నూతన ఎస్సైగా కొంగ శ్రవణ్ కుమార్

టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి:



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం నూతన ఎస్సైగా కొంగ శ్రవణ్ కుమార్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. హనుమకొండ పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై వచ్చి రాయపర్తి పోలీస్ స్టేషన్ లో ఛార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాయపర్తి మండల ప్రజలు పోలీసుల సేవలకు సహకరిస్తూ అసాంఘిక కార్యకలాపాలపై, చట్టవ్యతిరేక విధానాలను నియంత్రించడానికి తగిన సమాచారం అందిస్తూ పోలీస్ సేవలను వినియోగించుకోవాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కోళ్ళఫారంలో రేషన్ బియ్యం పట్టివేత

టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:



ఐనవోలు మండలం పంతిని గ్రామంలోని శారద కోళ్లఫారంలో అక్రమంగా పీడీఎస్ బియ్యం నిల్వలు ఉన్నట్లు సమాచారం వచ్చిందని ఎస్సై పస్తం శ్రీనివాస్ అన్నారు. అనంతరం పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా, సుమారు 15 క్వింటాల్లా రేషన్ బియ్యాన్ని పట్టుకోవడం జరిగింది. పట్టుకున్న బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు సమాచారం అందించి, పోలీస్ స్టేషన్ కు తరలించి, వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.